విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

### ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్



**న్యూఢిల్లీ,మే15 :** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 122 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శనివారం 16 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్
- ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- దేశ అభివృద్ధిలో ఇక ఎపి కీలక భూమి అన్న చంద్రబాబు

**పుట్టపర్తి,మే15 చట్టం న్యూస్:** దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో

మిగతా 2వ పేజీలో..



## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

- యూనివర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ
- విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి



**అమరావతి,మే15 చట్టం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను

మిగతా 2వ పేజీలో..

## రక్షణ రంగంలో భారత్ బలోపేతం

### ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోంది

### ఎక్స్ వేదికగా చంద్రబాబు వెల్లడి

పుట్టపర్తి,మే15 : రాయలసీమ లక్ష్యాలను చేరడమే కాదని.. లక్ష్యాలను ఛేదిస్తోందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రక్షణ రంగంలో భారత్ బలోపేతానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చేపడుతున్న ప్రోగ్రామ్ ఫెసిలిటీ కేంద్రం రాయలసీమ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈరోజు ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరయ్యానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో స్వదేశీ రక్షణ సాంకేతికతల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని ఉద్ఘాటించారు. స్టెల్త్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ అవియానిక్స్, సమగ్ర యుద్ధ విమాన సాంకేతికతలో ఏఎంసీఏ ప్రోగ్రామ్ కీలకమని వ్యాఖ్యానించారు. ఈరోజు రాయలసీమలో కీలక రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో 9 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. వ్యూహాత్మక తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

- రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి
- పుట్టపర్తి పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**పుట్టపర్తి,మే15 చట్టం న్యూస్:** యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి – కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర

మిగతా 2వ పేజీలో..

## సర్ అర్థర్ కాటన్‌కు జగన్ నివాళి



**అమరావతి,మే15 చట్టం న్యూస్:** సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. సర్ ఆర్థర్ కాటన్‌కు నివాళి అర్పించారు. ఈ క్రమంలో వ్యవసాయ, నీటిపారుదల రంగానికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. 'గోదావరి జిల్లాలు నేడు పచ్చని పంట పొలాలతో అలరారుతున్నాయంటే అందుకు కారణం సర్ ఆర్థర్ కాటన్. సముద్రంలో కలిసిపోతున్న వరద నీటికి అడ్డుకట్ట వేసి రాజమహేంద్రవరం సమీపంలో ధవళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి.. లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించిన

మిగతా 2వ పేజీలో..

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ




**న్యూఢిల్లీ,మే15చట్టం న్యూస్ :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం

మిగతా 2వ పేజీలో..

## బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి

### నైతికత నిరూపణలకు ఇదే సమయం: రేవంత్



**హైదరాబాద్,మే15 చట్టం న్యూస్:** పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పారిపోవడం తప్పు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని.. అలా చేస్తే ఆయన గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఎలాంటి

మిగతా 2వ పేజీలో..

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




న్యూఢిల్లీ,మే15 : ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు

మిగతా 2వ పేజీలో..

## తమిళనాడులో విదేశీయుల ఓటు

- ఇమ్మిగ్రేషన్ అధికారుల దర్యాప్తుతో బయటపడ్డ వ్యవహారం
- పదిమందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**చెన్నై,మే15 :** తమిళనాడు ఎన్నికల్లో విదేశీయులు ఓటేసిన వైనం బయటపడింది. ఎన్నికల అధికారుల కళ్లు గప్పి ఓట్లేయడం సంచలనంగా మారింది. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత.. విదేశీయులు ఓటింగ్ పాల్గొన్నట్లు వచ్చిన సమాచారంతో దర్యాప్తు జరిపిన ఇమ్మిగ్రేషన్ అధికారులు.. పది మందిని అరెస్టు చేశారు. గత ఎన్నికల్లో ఓట్లేసిన వారిని చెన్నై, మధురై విమానాశ్రయాలలో అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎక్కువగా శ్రీలంకకు చెందినవారే ఉన్నారు. విదేశీ వీసా ఉండి కూడా తమిళనాడులో ఎలా ఓట్లు వేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. అరెస్టైన 10 మందిలో.. రంజిని (59), సర్ఫుదీన్ (68), నీలాంతి (44), జయంతన్ (40), చార్లీ బాలచంద్రన్ (48), చక్రవర్తి లోగప్రియ (50),

మిగతా 2వ పేజీలో..

## ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు

### ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు



**అమరావతి,మే15చట్టం న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు

మిగతా 2వ పేజీలో..

## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

### 26న కేరళ తీరాన్ని తాకుతాయన్న ఐఎండి



**న్యూఢిల్లీ,మే15 చట్టం న్యూస్:** ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో

మిగతా 2వ పేజీలో..

## ఆత్మహత్యలు కావు..వ్యవస్థలు చేసిన హత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న



**న్యూఢిల్లీ,మే15 చట్టం న్యూస్:** నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ

మిగతా 2వ పేజీలో..

## ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

**మొదటి పేజి తరువాయి..**

తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకు సాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

**మొదటి పేజి తరువాయి..**

లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించామన్నారు. 'యుద్ధ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో డ్రోన్ సిటీ ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఇక నుంచి కర్నూలును డ్రోన్ హబ్‌గా పిలుస్తారు. ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయరంగంలో కూడా డ్రోన్ పాత్ర కీలకంగా మారింది. హెచ్‌ఎఫ్‌సీఎల్ రూ.1294 కోట్ల పెట్టుబడితో రాబోతోంది. ఆయుధాల తయారీ రంగంలో స్వావలంబన దిశగా కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. యుద్ధసమయంలో సొంత భద్రత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. కొన్నేళ్ల క్రితం రక్షణరంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద దిగుమతిదారుగా ఉండేవాళ్లం. ఇప్పుడు పరిస్థితులు మారాయి.. గత పదేళ్లుగా చేసిన కఠోర శ్రమకు ఫలితాలు వస్తున్నాయి. 2004లో కేవలం భారత్ రూ.46వేల కోట్ల విలువైన ఆయుధ పరికరాల తయారీ ఉండేది. ప్రస్తుతం రికార్డు స్థాయిలో రూ.1.75లక్షల కోట్లకు చేరిందని గర్వంగా చెబుతున్నాం' అని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ అర్థర్ కాటన్‌కు జగన్ నివాళి

**మొదటి పేజి తరువాయి..**

మహనీయుడు. వ్యవసాయ, నీటిపారుదల రంగానికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేం అని' పోస్టు చేశారు. గోదావరి జిల్లాలు నేడు పచ్చని పంట పొలాలతో అలరారుతున్నాయంటే అందుకు కారణం సర్ ఆర్థర్ కాటన్ గారు. సముద్రంలో కలిసిపోతున్న వరద నీటికి అడ్డుకట్ట వేసి రాజమహేంద్రవరం సమీపంలో ధవళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించిన మహనీయుడు ఆయన అని కోనియాడారు.

## బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి

**మొదటి పేజి తరువాయి..**

కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని.. పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని చెప్పారు. బండి సంజయ్ కింది నుంచి కష్టపడి పైస్థాయికి వచ్చారని.. కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని సీఎం అన్నారు. తప్పయినా.. ఒప్పయినా ఆయన నిలబడి సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే కుమారుడిని పీఎస్‌లో అప్పగించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పనే విషయాన్ని విచారణ అధికారులు తేలుస్తారన్నారు.

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

**మొదటి పేజి తరువాయి..**

ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్‌ఏఏసీ, ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక ప్రక్రియ చేపడతామని వివరించారు. వివరాలను వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు అందులోనే ఉంటాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశమిదేనని ఆయన అభివర్ణించారు. సమయ పాలనతో ఈ నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా వివరాలను వెల్లడించారు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

**మొదటి పేజి తరువాయి..**

ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

## ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు

**మొదటి పేజి తరువాయి..**

తెలియజేశారు. 'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ / ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారిత వృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతదేశ వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రను బలోపేతం చేయడానికి నిరంతరం మద్దతు ఇస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్... పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, భవిష్యత్తు - సిద్ధ పెట్టుబడుల కోసం తన దార్శనికతను బలోపేతం చేస్తూనే ఉంది' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి





**మొదటి పేజి తరువాయి..**

పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ఎ÷-లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒకప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ. ఒకానోక దశలో అనంతపురం ఎడారిగా మారిపోయింది. రాయలసీమ రూపు రేఖలు పూర్తిగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌ది. సీమకు నీళ్లు తీసుకురావాలి, ప్రజల జీవితాలను మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలహారతి ఇచ్చాం. కేంద్రం సహకారంతో రాయలసీమ రూపు రేఖలు మారబోతున్నాయి. రాయలసీమను మళ్లీ రతనాలసీమ చేసే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. కడప స్టీల్‌ప్లాంట్ పనులు జూన్‌లో ప్రారంభించి 2028 నాటికి నిర్మాణం పూర్తి చేసి రాయలసీమకు కానుకగా ఇస్తాం. దేశానికి ఏపీ రక్షణకవచంగా నిలబడుతోంది. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్.. ఇప్పుడు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో 600 కిలోలు, వచ్చే ఏడాది 1500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తాం. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ మారబోతోందని సీఎం అన్నారు.

# తమిళనాడులో విదేశీయుల ఓటు

**మొదటి పేజి తరువాయి..**

సునీత చక్రవర్తి (48) మొదలైన వారు శ్రీలకం పౌరులు. వీరితో పాటు బ్రిటన్‌కు చెందిన అయ్యదురై (53), ఇండోనేషియాకు చెందిన టిటిన్ మరియాట్టి (47), కెనడాకు చెందిన జితేంద్రనాథ్ (38) అరెస్టైన వారి లిస్టులో ఉన్నారు. చెన్నై, మధురై ఎయిర్ పోర్టులలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇండియా నుంచి విదేశాలకు వెళ్తున్న క్రమంలో.. వారి చూపుడు వేలుకు ఇంకు గుర్తు ఉండటం గమనించారు. విదేశాల వీసా కలిగి ఉండి.. ఇంకు మార్కు గుర్తులు ఉండటమేంటనే అనుమానంతో విచారించారు. దీంతో వాళ్లు మొన్నటి ఎన్నికల్లో ఓటేసినట్లు ఒప్పుకున్నారు. శ్రీలకం వీసాతో వచ్చిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డులు ఉండటం గమనార్హం. విదేశీయులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం చట్టవిరుద్ధంగా నేరమని.. జారీ చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే మొటి అరెస్టు మంగళవారం (మే 12) చేసినట్లు పోలీసులు తెలిపారు. విదేశీయులు ఓటు వేశారనే అంశం ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కారణంగా లక్షల ఓట్లు తొలగించారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ విదేశీ ఓటర్లు ఎలా ఓట్లు వేశారని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం తమిళనాడులో 74 లక్షల పేరర్లను తొలగించారు. దాదాపు 28 క్షల కొత్త ఓటర్లను యాడ్ చేశారు. ఒకవైపు సర్ ప్రక్రియ పూర్తయ్యాక కూడా విదేశీయులు ఎలా ఓట్లేశారని ప్రశ్నిస్తున్నారు. ఓటర్ లిస్టులో పేర్లు ఉంటే.. ఎన్నికల అధికారులు తొలగించలేదా అని ప్రశ్నిస్తున్నారు. అంటే సర్ పక్రియ సరిగ్గా జరగటం లేదా అనే ప్రశ్నలు లేవనెత్తున్నారు.

# ఆత్మహత్యలు కావు..వ్యవస్థలు చేసిన హత్యలు

**మొదటి పేజి తరువాయి..**

భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

**మొదటి పేజి తరువాయి..**

పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం

గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

**మొదటి పేజి తరువాయి..**

ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

### సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

హైదరాబాద్,మే15 : ఎస్‌ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్‌ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్‌ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్‌ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్‌ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## నీట్ పేపర్ లీక్ సూత్రధారి కులకర్ణి

### ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

న్యూఢిల్లీ,మే15 : నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ప్రొఫెసర్ పి.వి.కులకర్ణిని సీబీఐ అరెస్టు చేసింది. నిందితుడిని పుణెకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తించిన అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తరఫున పరీక్ష పక్రియలో కొన్నేళ్లుగా కులకర్ణి పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాలను పొందే అవకాశం అతనికి దొరికింది. ఏప్రిల్ చివరి వారంలో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సహాయంతో నిందితుడు పేపర్ లీక్ కుట్రకు పాల్పడినట్లు సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలోని పుణెలో తన నివాసంలో ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ తరగతులను కులకర్ణి నిర్వహించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. మనీషా సహాయంతో పలువురు విద్యార్థులను సమీకరించి వారికి రహస్యంగా కోచింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు ఆరోపించారు. ఈ తరగతుల్లోనే ప్రశ్నలు, సరైన జవాబులను విద్యార్థులకు చెప్పారని అధికారులు తెలిపారు. ఆ ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రాల్లో వచ్చాయని వెల్లడించారు. దీంతో మే 14న మనీషాను అరెస్టు చేయగా.. తాజాగా కులకర్ణిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, అహల్యానగర్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఏడుగురిని సీబీఐ అరెస్టు చేసింది. వారిలో ఐదుగురిని ఇప్పటికే కోర్టులో హాజరుపర్చగా.. ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. గురువారం అరెస్టయిన మిగిలిన ఇద్దరు నిందితులను ట్రాన్సిట్ రిమాండ్ నిమిత్తం పుణెలోని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ కోసం ఆ ఇద్దరినీ ఢిల్లీకి తరలించనున్నారు.

# జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోలు





- రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
- లారీలు వ్యాన్లు ట్రాక్టర్లలో తరలింపుకు అనుమతి
- ప్రత్యామ్నాయ గోదాంలో ధాన్యం దిగుమతి
- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం
- రైతులు ఆందోళన చెందవద్దు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 15 ,(చట్టం బ్యూరో ) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వరి ధాన్యం దిగుమతి ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని లారీలు వచ్చాయి? ఎన్ని అన్లోడింగ్ చేశారు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని వారు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. దాన్యం దిగుమతి కోసం సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వాడుకునేందుకు ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. ఇక్కడ హమాలీలు వెంటవెంటనే ధాన్యం దిగుమతి చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భోజన, వసతి, వైద్య సదుపాయం కల్పిస్తున్నారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. గతంలో కంటే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు అందరి సహకారంతో దాన్యం కొనుగోలు ప్రక్రియ సాగుతుందని పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదవాలి





- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్సీ స్టడీ సర్కిల్ ఖాళీ సీట్లలో అడ్మిషన్లకు సంప్రదించాలి
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల్లో కింద ఎస్సీ స్టడీ సర్కిల్ లో శిక్షణ తరగతులు ప్రారంభం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 15 ,(చట్టం బ్యూరో) :** పోటీ పరీక్షల కోసం అభ్యర్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల్లో కింద ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా స్టడీ సర్కిల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థి ఒక్కో సబ్జెక్ట్ కు పక్కా ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ దినపత్రికలు చదవాలని సూచించారు. దీంతో రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. ఎక్కువ గంటలు చదవాలని, రివిజన్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విధానంలో ఉన్న కోచింగ్ ను వినియోగించుకొని అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ ఖాళీగా ఉన్న సీట్లను ప్రభుత్వ నిబంధనల మేరకు భర్తీ చేస్తామని, అభ్యర్థులు సిరిసిల్లలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, స్టడీ సర్కిల్ హనరరీ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు



**కర్నూలు, చట్టం న్యూస్ (15 మే 2026):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో జిల్లా జడ్జి మరియు అధ్యక్షులు జి. కబర్ధి సూచనల మేరకు న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, స్థానిక కల్లూరు ముజఫర్ నగర్ నందుగల సచివాలయం నందు పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ జాగృతి పథకం 2025 కింద "సురక్షిత బచ్పన్- సురక్షిత్ భవిష్య" పై అవగాహన కల్పించారు. అక్కడి గల పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించేశీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. పిల్లలకు ఏదయినా సమస్య వస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మాట్లాడుతూ కిషోర్ వికాసం క్రింద బాల్యవివాహాల వల్ల జరిగే నష్టా లను గురించి వివరించారు. కర్నూలు సిడిపిఓ అనురాధ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్. 1098,మహిళా హెల్ప్ లైన్ నెంబర్. 181,పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్. 112 ల గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞను పిల్లలతో చేపించారు.ఈ సదస్సు లో ఐసీడీఎస్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, సిడిపిఓ అనురాధ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివరామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకొని సీఎం హామీ

**కొడిమ్యాల, మే 15 (చట్టం) :** ఒడ్డు చేరేదాక ఓడ మల్లయ్య..ఒడ్డు చేరిన తర్వాత బోడి మల్లయ్య అన్నట్టు నాయకులు ఎన్నికల ముందు ఉద్యోగులకు హామీలను గుప్పించి ఓట్లు వేయించుకొని గెలిచాక వీరికిచ్చిన హామీలను గాలికి వదిలేస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు పరచక పోగా..పైగా ఈ చిరు, తాత్కాలిక ఉద్యోగులపై అధికారులు అధికార ప్రతాపాన్ని చూపుతున్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ లో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 20 వేల మంది తాత్కాలిక ఉద్యోగులు 15 ఏండ్లుగా వారు చేస్తున్న ఉద్యోగంలో ఎలాంటి ఎదుగూ బొదుగూ లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 సంవత్సరంలో ఉద్యోగాల్లో నియమింపబడి తెలంగాణ స్వరాష్ట్రం ఆవిర్భవించి ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఈ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క సూక్ష్మ హామీని ప్రజాప్రతినిధులు, అధికారులు నెరవేర్చలేదు.



# గ్రంధాలయాలు జ్ఞానానికి హృదయం లాంటివి

**మండల విద్యాధికారి రాఘవులు**



**రాయికల్ మే 15 చట్టం :** గ్రంథాలయాలు జ్ఞానానికి హృదయం లాంటివి అని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని గ్రంథాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయం అనేది పుస్తకాలు, పత్రికలు వంటి జ్ఞాన వనరుల సమాహారం అని, ఇవి చదువుకోవడానికి, పరిశోధన చేయడానికి మరియు పఠన అలవాట్లను పెంపొందించుకోవడానికి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తాయి అని అన్నారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రాయికల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయాలలోని నిశ్శబ్ద వాతావరణం చదువుకోవడంపై ఏకాగ్రతను పెంచుతుంది అని, విద్యార్థులు వారి విరామ సమయంను గ్రంథాలయాలకు వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సి ఆర్ పి కుడుకల రవీందర్, సిసిఒ వెంకటేశ్వర్ రావు, గ్రంథాలయ సిబ్బంది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# దుండ్ర పల్లిలో పశువుల పాక దగ్ధం





**బోయిన్ పల్లి మండలం / మే 15 , (చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలం లోని దుండ్ర పల్లి గ్రామంలో కవ్వం పల్లి బాబు యొక్క పశువుల పాక కరెంట్ షాక్ తో దగ్ధం అయింది.దాదాపు లక్ష రూపాయల విలువ గల మందు బస్తాలు, డ్రిప్ పైపులు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య పరిశీలించి నిరుపేద రైతుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు వెళుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్



**బోయిన్ పల్లి మండలం / మే 15,( చట్టం బ్యూరో) :** ఇంజనీరింగ్ కాలేజీలకు సెలవులు ఉండడంతో ఉపాధి హామీ పనికి వెళ్లుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్ , ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలకు సర్పంచ్ శ్రీమతి గంగాధర్ కావ్య లక్ష్మణ్ గారు, ఉప సర్పంచ్ శ్రీ గౌడిసెల తిరుపతి గౌడ్ గారు, మండల కాంగ్రెస్ కార్యదర్శి అల్వాల ధర్మయ్య , సోషల్ మీడియా ఇన్‌చార్జ్ జాగిరి వెంకటేష్ తో కలిసి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

వారి సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే గొప్ప మనసును ప్రతిబింబిస్తోంది.



# ట్రంప్ కుంపటితో ఆర్థిక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమురు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

## లీకేజీని అరికట్టేందుకు చర్యలు

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ,మే15 : నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం. రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

# ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

## వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

న్యూఢిల్లీ,మే15 : పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# ఆదివారం నుంచి అధిక జేష్టమాసం

- పెళ్లిళ్లు తదితరాలకు నెలపాటు విరామం
- శుభముహూర్తాలకు బ్రేక వేళ తగ్గిన బంగారం ధరలు

**విజయవాడ,మే15 :** అధిక జేష్టమాసంతో శుభముహూర్తాలు అయిపోయాయి. మరో నెలరోజుల తరవాతనే పెళ్లి తదితర ముహూర్తాలకు ఛాన్స్ ఉంది. గురువారం నుంచి అన్నిరకాల శుభ ముహూర్తాలు ముగిసాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడాయి. ఇప్పుడు ముహూర్తాలు నెల రోజల పైబడి లేవని సెలవిచ్చారు. ఆదివారం నుంచి అధిక జ్యేష్ట మాసం రానుండడంతో జూన్ 20 వరకూ మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు.జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం ముహూర్తాలున్నా చతుర్మాసం అడ్డొస్తోందని పురోహితులు అంటున్నారు. ఆ తరువాత నవంబరులో కార్తీక మాసం కారణంగా 11 రోజులు, డిసెంబరులో మరో 14 రోజుల్లో కూడా అనువైన ముహూర్తాలున్నాయంటున్నారు. దీంతో పెళ్లిళ్లపై ఆధారపడ్డ వారు ,ఇతర కార్యక్రమాలపై ఆధారపడ్డ వారికి ఖాళీగా ఉండాల్సిన ఆగత్యం ఏర్పడింది. కారణం ఏదైనా భారత్‌లో బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాల పెంపు నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో భారీ కోత కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,090కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో ఏకంగా రూ.2,240ల మేర కోత పడింది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,46,750కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.2,050ల మేర తగ్గింది. నగరంలో వెండి ధరలో కూడా రూ.10 వేల కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది

ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,63,390గా ఉంది. ఢిల్లీలో రూ.1,60,240గా, ముంబైలో రూ.1,60,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,49,500గా, ఢిల్లీలో రూ.1,46,900గా, ముంబైలో రూ.1,46,750గా ఉంది. చెన్నై సహా పలు నగరాల్లో వెండి దర రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే దేశంలో కిలో వెండి ధర రూ.10 వేల మేర తగ్గింది.

# అలజడులు సృష్టిస్తున్న వైసిపి అల్లరిమూకలు

## చిల్లర విషయలతో ఆందోళనలతో అరాచకం

### నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు విమర్శలు

కర్నూలు,మే15 : వైసీపీ నేతలపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కర్నూలులో వైసీపీ నేతల ఆందోళనలపై స్పందించారు. రౌడీ మూకల గురించి మాట్లాడాల్సిన అవసరం లేకపోయినా ప్రజాప్రతినిధిగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. వైసీపీ నాయకులు చిల్లర ఇష్యూలను పట్టుకొని అల్లరి మూకలతో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలులో గురువారం జరిగిన వైసీపీ ఆందోళనలో సగం మందికి పైగా గంజాయి బ్యాచ్, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వారే పాల్గొన్నారని తెలిపారు. ఎస్వీ మోహన్ రెడ్డి స్నాక్ మనుషులతో మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. బాలు అనే వ్యక్తి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దోచుకున్నాడని తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే వైసీపీ నాయకులు ఇలాంటి వారి కోసం ఆందోళనలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మంత్రిపై ఏవేవో మాట్లాడుతున్నారని బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వ్యాపారాలు చేసి కష్టపడి సంపాదించడం తప్పా అని ప్రశ్నించారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చారని వైసీపీ నేత అంటున్నారని.. జగన్ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదా అని ప్రశ్నించారు. గంజాయి బ్యాచ్‌పై నిఘా పెడతామని స్పష్టం చేశారు. ముచ్చుమర్రిలో మైనర్ బాలికను అత్యాచారం చేసి చంపిన వాళ్లు వైసీపీ కార్యకర్తలే అంటూ ఆరోపించారు. బాలికను చంపిన వారిని వైసీపీ నేతలు పరామర్శించి.. తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తాను శవ రాజకీయం చేయలేదన్నారు. బాలిక శవం కోసం 5 రోజులు గాలించామని.. అప్పుడు వైసీపీ నేతలంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు కాదు...రాక్షసులంటూ విరుచుకుపడ్డారు. రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా.. తాను సిద్ధం అంటూ ఎంపీ సవాల్ విసిరారు. 'అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి వీడియోలు తీసి బెదిరిస్తుంటే పోలీసులు స్పందించడం తప్పా. పోలీసులను లాక్కొచ్చి పనిష్మెంట్ ఇస్తారట.. పోలీసులు అంటే ఏమనుకుంటున్నారు. టీడీపీ ఎవరినీ వదలదు.. మేము తప్పుచేసినా యాక్షన్ తీసుకుంటారు. భూకబ్జాలు చేశారంటున్న వాళ్లు ఆధారాలతో ఎందుకు ముందుకు రాలేదు' అని ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నించారు.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే15 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు


## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే15 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్





పుట్టపర్తి,మే15 : శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. ఏఎంసీఏ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15,803 కోట్లతో ఏఎమ్‌సీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. దీంతో 7,500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నారు.

# గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

### లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లు

### టెన్త్. ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా

### గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సిబిఐ

న్యూఢిల్లీ,మే15(ఆర్ఎన్ఎ): నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320- 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89? మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341-361 మధ్యే మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515-550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేదు..

- వేగవంతంగానే ప్రక్రియ
- మార్కెట్ యార్డ్ క్లీనింగ్‌కు పత్యేక చర్యలు..
- రైతులు ఆందోళన చెందవద్దు..
- మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 15 ,(చట్టం బ్యూరో)**
కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగానే కొనసాగుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేదని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లు యథావిధిగా సాగుతున్నాయని తెలిపారు.
ఈరోజు ఉదయం మార్కెట్ యార్డును స్వయంగా సందర్శించిన చైర్మన్ ఆకుల నరసన్న, యార్డులో పారిశుధ్య నిర్వహణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. రెండు నుంచి మూడు రోజుల్లో మార్కెట్ యార్డ్ మొత్తం క్లీనింగ్ పనులు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. చివరి గింజ వరకూ వరి, మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని గుర్తుంచుకోవాలని ఆకుల నరసన్న పేర్కొన్నారు.
---------

# డీజిల్ పెట్రోల్ ధరలను పెంచిన బిజెపికి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- ప్రజలు పొదుపు చెయ్యాలని నీతులు చెప్పిన ప్రదానమంత్రి మాత్రం అంగు ఆర్భాటాలతో ఐదు రోజుల విదేశీ యాత్ర.
- పొదుపు సూత్రం ప్రజలకు చెప్పి దొంగచాటుగా పెట్రోల్ డీజిల్ ధరల పెంపు.
- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రక్షణ సేన, కరీంనగర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 15 ,(చట్టం బ్యూరో):** పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం అడ్డగోలుగా పెంచుతూ ప్రజలపై బిజెపి కేంద్ర ప్రభుత్వం భారం మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా ఈ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. కేంద్రం ప్రభుత్వం పెంచిన ఇంధన ధరల వల్ల సామాన్య పేద మధ్య తరగతి ప్రజల జీవనం విధానం మీద తీవ్రంగా దెబ్బ పడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఈ ధరల పెంపు ద్వార ప్రజ రవాణాతో ముడిపడి ఉన్న అన్ని రంగాల కార్మికుల మీద ప్రజలమీద, వ్యాపారుల మీద తీవ్రమైన దెబ్బ పడుతుందని వారు అన్నారు.
ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తరువాత ఇలా అన్యాయంగా పెట్రోలు, డీజిల్ ధరల పెంచడం కోసం ప్రధానమంత్రి ప్రజల దృష్టి మళ్లించాడానికి పొదుపుగా వాడాలి. కాన్వాయ్ లు తగ్గించాలని అదేవిధంగా ప్రజలు ఏది తినాలో, ఏది కొనుగోలు చెయ్యాలో అని కొత్త కొత్త కథలు మనకు చెప్పిన ప్రధానమంత్రి తను మాత్రం ఐదు రోజులపాటు విదేశీ పర్యటన వెళ్తూ వెళ్తూ ఈ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి పోయారు దేశ ప్రజలు ఇన్ని ఇబ్బందులకు నెట్టివేసి వారు మాత్రం హంగు ఆర్భాటాలతో విదేశాలకు బయలుదేరి పోవడంతో బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రజలను గాలికి వదిలేసి పలనచేస్తుందనే విషయం తేలిపోయిందని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# నార్త్ జోన్లో ప్లానింగ్ సెక్రటరీ ఆనంద్ మాయాజాలం

- టి పి ఓ ప్రమీల ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- లంచాల మత్తులో ప్లానింగ్ విభాగం

**విశాఖపట్నం...**అక్రమ నిర్మాణం పై వార్త రాసిన లేదా ఫిర్యాదు చేసిన నోటీసులు ఇచ్చి కనీసం అక్రమ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని .ప్రభుత్వ నిబంధనలు అంటే సదరు బిల్డర్ కు లెక్కలేదు. క్షేత్రస్థాయి అధికారులకు జవాబుదారీతనం అసలే లేదు. అధికారం అండ చూసుకుని కొందరు, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని మరికొందరు అక్రమ నిర్మాణాల పర్వాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారు. నార్త్ జోన్ 15వ వార్డు హెచ్ బి కాలనీ రోడ్డు తాపేశ్వరం స్వీట్ బ్యాక్ సైడ్ ఏరియాలో బిల్డర్ ఆనంద్ వేస్తున్న అక్రమ నిర్మాణం ఇప్పుడు టౌన్ ప్లానింగ్ విభాగం వైఫల్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. సచివాలయ పరిధిలో ఇక్రమ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నా, డబ్ల్యూపీఆర్ఎస్. ఆనంద్ మౌనం వహించడం వెనుక ఉన్న మర్మమేమిటి? అక్రమ నిర్మాణాలపై వివరణ అడిగితే నోరు విప్పని ఆమె తీరు చూస్తుంటే, ఆమె ప్రజల పక్షమా లేక బిల్డర్ల పక్షమా అన్న సందేహం కలుగుతోంది. ఒక ప్రభుత్వ ఉద్యోగి గా ఉంటూ అక్రమాలను అడ్డుకోవాల్సింది పోయి, బిల్డర్లకు, వత్తాను పలుకుతున్నారా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీపీఓ ప్రమీల ఎన్నిసార్లు ఆదేశించినా, డబ్ల్యూపీఆర్ఎస్ ఆనంద్ తీరులో మార్పు రాకపోవడం వెనుక ఉన్న 'బలం' ఎవరిది? నిబంధనలకు విరుద్ధంగా ఆకాశాన్ని అంటేలా అదనపు అంతస్తులు వేస్తుంటే బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఏం చేస్తున్నారు? క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడంలో జయన పూర్తిగా విఫలమయ్యారు.

### అక్రమ నిర్మాణాలకు అడ్డాగా సచివాలయ పరిధి..

### నిమ్మకు నీరెత్తిన ప్లానింగ్ అధికారులు

" ఆక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో ఆయన చూపుతున్న జాప్యం, బిల్డర్లతో ఆయనకున్న అంతర్గత ఒప్పందాలను శంకిస్తోంది. బిల్డర్ ఆనంద్ బరితెగింపు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. "అధికారులు "టౌన్ ప్లానింగ్ విభాగానికి, మాకు ఉన్న సహకారం అటువంటిది" అని ఆయన చెప్తున్నారంటే, అధికారులకు ఆయన ఎంతగా మేపుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న బిల్డర్ ఆనంద్ పై, అతనికి సహకరిస్తున్న డబ్ల్యూపీఆర్ఎస్ ఆనంద్ , బిల్డింగ్ ఇన్స్పెక్టర్, టి పి ఓ ప్రమిల లపై కఠిన చర్యలు తీసుకోవాలి. పారదర్శకత లేని ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, తక్షణమే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.
---------



# జిల్లా జైలు ఆకస్మిక తనిఖీ..!



**కర్నూల్, చట్టం న్యూస్ (15 మే 2026):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి జిల్లా కారాగారము తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అద్వకేట్ ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా
జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివ రామ చంద్ర రావు మరియు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయ వాది సుదీప్, ప్యారా లీగల్ వాలంటీర్ హేమంత్, ట్రైనింగ్ న్యాయవాదులు మరియు పురుష మహిళా ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి: సిపిఐ



**మహబూబ్ నగర్ 15 మే 26 ( చట్టం న్యూస్ ) :** వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో పెంచిన పెట్రోల్ ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వము ప్రజలపై పెట్రోల్పై 3 రూపాయల చొప్పున పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
నీట్ పరీక్ష లీకేజ్ పై కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని నీటి పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయల నష్టం చెల్లించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.
సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పక్షమాసియాలో ఇద్దరు జరుగుతున్న ధరలు పెంచబోమని ఇచ్చిన మాటను కేంద్ర ప్రభుత్వము ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు మిగియగానే పెట్రోల్ ధరలు లీటర్ కు మూడు రూపాయలు చొప్పున పెంచి ప్రజలను దోపిడీ చేస్తున్నారని చెప్పారు.
ప్రజల సంక్షేమమే బాధ్యతగా పాలకులు వ్యవహరించడం లేదని అడ్డగోలు దోపిడీ వ్యవహారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు కళావతమ్మ రవీందర్ శిరీష కృష్ణయ్య వెంకటేష్ వంశి కుమార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# జేజేబీ ఆకస్మిక తనిఖీ..!



**కర్నూల్, చట్టం న్యూస్ (15 మే 2026):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం,వసతి సదుపాయాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం ఆ కాంపౌండ్ లోనే గల జువెనైల్ జస్టిస్ బోర్డు ఆఫీస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల పట్ల తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ అపర్ణ, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది నాగప్ప, డీపీవో దివాకర్, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం మరియు మెంబెర్స్ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు చర్యల్లో టిడిపి మరో అడుగు

- మహానాడును వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయం
- నెల్లూరు వేదికగా నిర్వహించాలనుకున్న మహానాడు రద్దు
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు
- వర్చువల్గా జిల్లా పార్టీ కార్యాలయాలద్వారా ప్రసారం

**అమరావతి,మే15 :** పొదుపు చర్యల్లో భాగంగా తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మహానాడును ఈసారి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వేదిక ఏర్పాటు చేసి నిర్వహించాలని పార్టీ నేతలకు సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,845 క్లస్టర్లలో పార్టీ శ్రేణుల కోసం ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని తొలుత నిర్ణయించి ఏర్పాట్లు ప్రారంభించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 27, 28న మహానాడు జరగనున్న సంగతి తెలిసిందే. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై పార్టీ హై కమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా నెల్లూరులో మూడు రోజుల పాటు నిర్వహించాలని భావించిన మహానాడును ఇప్పుడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మే 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు మహానాడు కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడును నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టీడీపీ చరిత్రలో హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహణకు తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. పార్టీ కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచుతూ, సమర్థవంతమైన నిర్వహణకు ఈ విధానం ఉపయోగపడుతుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు.
పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొనగా, జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకానున్నారు. మంగళగిరిలో జరిగే మహానాడుకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రత్యక్షంగా హాజరవుతారు. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు, ముఖ్య నాయకులు తమ తమ నియోజకవర్గాల నుంచి ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొంటారు. పార్టీకి చెందిన 1848 క్లస్టర్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు కూడా ఆయా క్లస్టర్ల నుంచే వర్చువల్‌గా మహానాడులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఒకేసారి మహానాడును వీక్షించేలా సాంకేతిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా మహానాడులో ప్రవేశపెట్టే రాజకీయ, ఆర్థిక, సంక్షేమ తీర్మానాలు సహా అన్ని కార్యక్రమాలు సంప్రదాయ మహానాడు తరహాలోనే నిర్వహించనున్నట్లు టీడీనీ నేతలు వెల్లడించారు. తీర్మానాల ఆమోదం, నాయకుల ప్రసంగాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు అన్నీ హైబ్రిడ్ మోడల్‌లో కొనసాగనున్నాయి. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ విధానాలపై చర్చ, భవిష్యత్తు రాజకీయ వ్యూహాల రూపకల్పన వంటి అంశాలు ఈ మహానాడులో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి.

# ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అత్యాచార కేసు

## .నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

**కోల్‌కతా,మే15 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో విధినిర్వహణల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వేటు వేశారు. ఆ ముగ్గురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వీరిలో అప్పటి కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్, అభిషేక్ గుప్తా, మనోజ్ మఖోపాధ్యాయ్ ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లోని 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన సంచలనమైంది. వైద్యులు, విద్యార్థులు, పౌర సమాజం నిరసనలకు దిగారు. ఈ ఘటనలో నిందితులను శిక్షించి న్యాయం చేయాలని, పనిప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి అధికారులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. సాక్ష్యాలను తారుమారు చేయడం, పోలీసు చర్యలో జరుగుతున్న జ్యాపం, సంస్థాగతమైన నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో ఈ కేసును సీబీఐ చేపట్టింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఈ ఘటనను బీజేపీ ప్రధానంగా ప్రస్తావించింది. ఆర్జీ కర్ బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. బాధితురాలి తల్లికి రత్న దేబ్‌నాథ్‌కు పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిక్కెట్ కూడా ఇచ్చింది. ఆ నియోజకవర్గం నుంచి టీఎంసీ అభ్యర్థి తీర్ధంకర్ ఘోష్‌పై రత్న దేబ్‌నాథ్ 28,836 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు అధజకారులపై సిఎం తక్షణ చర్యలకు ఉపక్రమించారు.

# బండి భగీరథ ఫోక్సో కేసు

## సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం

## గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

హైదరాబాద్,మే15 : బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

95814 19999
చట్టం సాహితీ లోకం

## :భూమాతా ధ్యానం- భుక్తిముక్తి ప్రదాయకం



ఎల్ల జీవరాసులను ఏలుతావు ఇలామాత
చల్లనమ్మ సహనశీలి కృపాకరీ శరణుమాత

నీయొడిలో నిఖిల జీవులను ధరింతువోయమ్మ
పాయని పాపాలు బాధ లహంకారము భరించి
మోయరాని బరువుమోసె భూమాతవు నీవమ్మ
వాయువుపీల్చు నడ్చు నన్నంగొను నినుగనడు

నీదివ్యత్వం దెల్యము నీమనమ్ము దర్శింపం
వాదేలనొ స్థిరత్వమ్ము సహన జీవనాధారము
నీ విరాట్స్వరూపం ధ్యాన యోగసాధనము
చేతన పరిమితిదాట విశ్వచేతనకు మార్గం

అంతులేని బ్రహ్మాండభాండాల నడుమ మెరుపు
కాంతిమయం మమతామయ మొడి జీవజాలం
శాంతిమతి ధ్యానించ సంకుచితత్వమూడ్తువు
భ్రాంతిమాయ స్వాత్మభావం కరిగిస్తావమ్మ

విశ్వ చేతనాంశమనీ విశ్వనరుని కనుభూతి
విశ్వజనని భరించును జీవము పునరుద్ధరణం

విశ్వాత్మనుగన వికసన దయాక్షమసమత్వం
శశ్వత్ సేవాభావ మాధ్యాత్మిక స్థైర్యమ్ములు

కుండలినీ మేల్కొల్ప విశ్వరూప ధ్యానమొకటి
మండిత మూలాధార చక్రానికి సంబంధము
నిండుకొను భయమంత భద్రతాభావమెదుగు
వెండియు వసుధైక కుటుంబక భావనాంతర్యం

భూమితల్లి సంతానము భూలోక వాసులంత
ఆమె ప్రేమకరుణ గౌరవాత్మ నింద పరివర్తన
ఆమె దివ్యచైతన్యం వ్యాపించిన శుభమంతట
ప్రేమానుభూతిభక్తి ప్రకృతి రక్షించినపుడు
ఆమె కారాధన మీ శంకరునకు శుభంకరము

రచన::శంకర్ జీ డాబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

95814 19999
చట్టం సాహితీ లోకం

## మనసుపెట్టి విద్య నేర్చుకో




నీకు అర్థమయ్యే భాషలో
విద్య నేర్చుకో
మేధాశక్తిని పెంచుకోండి

అన్ని భాషలు నేర్చుకోండి
పరిజ్ఞానాన్ని పెంచుకోండి

పట్టుదలతో విద్య నేర్చుకో జ్ఞానాన్ని పెంపొందించ కో

పట్టుదలతో విద్య నేర్చుకో
ప్రపంచాన్ని చదవటం నేర్చుకో

మనిషికి వెలుగుదీపం జ్ఞానం
జ్ఞానమనే దీపాన్ని వెలిగించు

వెలుగు వెన్నెల లాంటిది
వెన్నెల కన్నా మీన్న విద్య

విద్య మనుషుల లో సంస్కారాన్ని నేర్పుతుంది.

విద్య జ్ఞానోదయాన్ని
జ్ఞాన సంపదను పెంచుతుంది

విద్యాబుద్ధులు నేర్చుకోండి
విజయం వైపు పయనించండి

స్త్రీ పురుష భేదం లేకుండా
విద్య అందరూ నేర్చుకోవాలి

విద్య మనిషిని వివేకవంతునిగా దిద్దుతుంది

కష్టపడి మీరు చదవకండి
ఇష్టంతో విద్య నేర్చుకోండి

ప్రపంచ మేధావులుగా
మీరు గుర్తించబడతారు

అసమానతలు దాటండి
నీ తల్లి భాషను కాపాడుకో

రచన సౌపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
నంది తెలుగుతేజం సాహితీ రత్న
అవార్డుల గ్రహీత



95814 19999
చట్టం సాహితీ లోకం

## చందాల కేశవదాసు



చందాల కేశవదాసు
నాటకకర్త, తొలి సినీగేయ రచయిత
కవి, నటుడు, గాయకుడు
హరికథా కళాకారుడు
అష్టావధాని, శతావధాని

తెలుగు మొదటి శబ్దచిత్రం
భక్త ప్రహ్లాదకు రాసెను పాటలు
నాటకాలలో సేవకుడి వేషమైనా
రాజు వేషమైనా మెప్పించేది దాసు
నాటకాలలో ప్రార్థనా గీతం
పరబ్రహ్మ పరమేశ్వర
రాసింది కేశవదాసు
ఎన్నో గ్రంథాలు రాసిన రచయిత

కళా ప్రదర్శన ద్వారా పొందిన
బంగారు కంకణాలను, పతకాలను
సత్కార్యాల కోసం చేసెను ఖర్చు


దేశభక్తి రచనలు చేసిన కవి

భద్రాచలంలో భక్తుల సౌకర్యార్థం
బావి తవ్వించి, విశ్రాంతి గృహం
ఏర్పాటు చేసెను కేశవదాసు

గజవెల్లి శ్రీనివాసాచారి
కాజీపేట

95814 19999
చట్టం సాహితీ లోకం

## నిజమైన చార్ ధామ్ యాత్ర!



ప్రపంచానికి దివ్యభారతదేశం
ఒక పవిత్ర పుణ్యవైదికపావన ఆధ్యాత్మిక ముక్తి మోక్షకేంద్రం!

నలు దిక్కులా పుణ్యక్షేత్రము లు,తీర్థములు
నదీనదాలు, ఆరామాలు, మహాసముద్రాలు
హిమవత్ పర్వత శ్రేణులతో కూడిన దేవి
దేవతలనిలయం భారతదేశ సనాతన
ధర్మం!

సుమారు పది శతాబ్ద ల క్రితం శ్రీ యోగి ఆదిశంకరాచార్య భారతదేశ భౌగోళిక ఆత్మ ఆధ్యాత్మిక ధార్మిక నైతిక సృజనాత్మక సనాతన ధర్మ కేంద్రంగా ప్రతిబింబించాలని భావించి నాలుగు వైపుల నాలుగు మహా పుణ్య,మోక్ష క్షేత్రాలను ప్రపంచానికి పరిచ యంచేసెఅవేచార్ధామములు!


తూర్పున పూరి జగన్నాథ్!
పడమర శ్రీకృష్ణ ద్వారక! దక్షిణమున శ్రీరామేశ్వరం! ఉత్తరమున బదరీనాథ్!

ఈ నాలుగు దిశలగల మహా పవిత్ర పుణ్యధామాలను దర్శి స్తే సంపూర్ణ భారతఆధ్యాత్మిక ఆత్మను, ప్రతిబింబించే జీవన్ము క్తియాత్రఫలించి మోక్షంపొందు నని ప్రతీతి!
ఈ చార్ ధామ్ లు హిందూ సనాతన ధర్మంలో1.బద్రీనాథ్
కృత, 2. రామేశ్వరం త్రేతా, 3. శ్రీకృష్ణ ద్వారక ద్వాపర, 4. పూరి జగన్నాథ్ కలియుగము లు,సనాతనధర్మ మహాయుగ కాల ప్రమాణ ప్రతీకలు! సృష్టి

స్థితికారుడు శ్రీమహా విష్ణువు
తన దినచర్య రామేశ్వరంలో స్నానం! బద్రీనాథ్లో ధ్యానం! పూరి జగన్నాథులో భోజనం! శ్రీకృష్ణ ద్వారకాలో శయనం!
భారతదేశం మొత్తం ఒకగొప్ప ఆధ్యాత్మిక శక్తికేంద్రంకావాలని

హిమాలయాలలో కైలాసపర్వతాలనానుకొనియున్న గంగోత్రి,యమునోత్రి బదరీనాథ్,కేదార్ లను రెండవ చార్ ధామ్ లుగ పిలుస్తూ భక్తి తో దర్శిస్తారు!
చార్ ధామ్ యాత్ర పుణ్య ఫల సిద్ధిరస్తు!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత
గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.



95814 19999
చట్టం సాహితీ లోకం

## కార్మికులదినోత్సవం (మే డే)

## అలసిన బతుకులు




అలసినబతుకులువారివి
అలు పెరగని శ్రమ జీవులువారు
రెక్కాడితే కాని డొక్కాడని కంకాళాలు
శ్రమయే ఆయుధమై సాగే జీవనాలు

పూలదారికాదు వారినడకలు
శ్రమ జీవికి లేవు కులమతాలు
ఉన్నది ఒక్కటే కులం శ్రామికులం
కష్టాలెన్నిఉన్నా కలసి సాగడమేఅభిమతం

భారమెంతైనాకలసి మోయడం సహజగుణం
సంసార బండికి భారము చెరిసగమే మోదం
ముందు,వెనుకలబండికిభారమైనాకదలదు మధ్య తరగతి మందహాసంతోమనుగడసాగేను

ఇరుగుపొరుగువారువీరికిఅన్నీఉన్నప్పుడే అందరునావారంటారు..
ఏమీలేనపుడుఎవరినీ చేజాపిఆశించరు
వీరి ది భేషజాలకు తావులేని జీవితం
బ్రతుకు బండికి భరోసా వారి సొంతం

శ్రమయే దైవం శ్రమయే జీవం బతుకు బండికి ఇంధనం
కానరాని దేశాలకు, కానలకు ఏగుతారువీరు

వలసదారులలోమదిలొగాయాలెన్నోచూస్తార
ు
విధి చేసిన వింతలు ఎన్నో భరిస్తారు


మానవమృగాలదాడినిదాటిరాగలిగినరోజు
మాయమాటలగుంట నక్కలచేతికి చిక్కనినాడు
బతుకుబండిసాగును నల్లేరుమీది నడకలా..
జీవితాన కోటి కాంతి రేఖలు జ్వలింపగలవు.

అవనికిఅన్నం పెట్టుకర్షకులు నిత్య శ్రామికులు
రైతులభవిత ఔతున్నదిఅప్పులఅఘాధాలు
శ్రామికులు లేనినాడు జగతి అదోగతి
లేదుకదా జగతిన పురోగతి
ప్రకృతివైపరీత్యాలతోఔతున్నదిబతుకుజట్కా బండి.
పాలకులుచేయాలిమరింతసరళచట్టాలు.

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం
విశ్రాంతఉపాధ్యాయులు,
కవి,
రచయిత
వి. కోట.
చిత్తూరు జిల్లా.
9000169823.

95814 19999
చట్టం సాహితీ లోకం

## నా దేశం గొప్పదయ్యా




మేము పుట్టేసరికే
మతాల పేరుతో దేశం మూడు ముక్కలైంది
రక్తపు గీతల మధ్య
స్వాతంత్ర్య జెండా ఎగిరింది
విడిపోయిన నేల కన్నా
విచ్ఛిన్నమైన మనసులే ఎక్కువగా ఏడ్చాయి

అయినా
"భారతీయులంతా నా సహోదరులు"
అని చిన్ననాటి ప్రతిజ్ఞల్లో
మమ్మల్ని ఒక్కటిగా నిలబెట్టారు

పాఠశాల మైదానాల్లో
కులం అడగని స్నేహాలు పూశాయి
మతం చూడని చేతులు
చేతులు పట్టుకుని పరుగులు తీశాయి

"చెట్టపట్టాలు పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయ్"
అని గురజాడ గారి గీతం
మన గుండెల్లో దేశభక్తిని నాటింది
"అన్ని మతాలు ఒక్కటే" అని
గురువులు చెప్పిన ప్రతి మాట
మనిషి విలువను నేర్పింది

బాల్యం వరకూ
దేశం తల్లి ఒడిలా అనిపించింది
పెద్దవాళ్లమయ్యాక
అదే దేశం
విభజనల గోడల మధ్య కనిపించింది

అందరూ సమానమన్నారు
కాని అవకాశాల తూకంలో
మనిషి కాదు
కులమే బరువైంది

ప్రతిభ వెనుక కూర్చుంది
పరిచయాలు ముందుకు నడిచాయి
చదువులోనూ
ఉద్యోగంలోనూ
పదోన్నతిలోనూ
రాజకీయాల్లోనూ
అర్హత కంటే
కులానికే ఎక్కువ ధర పలికింది

ప్రవేశ పత్రాల్లో
మొదట పేరు కాదు "కులమే" అడిగారు
మనిషి హృదయాన్ని కాదు,
వర్గాన్ని కొలిచారు

అధికారం
సేవ చేసే చేతికి కాదు
సమూహాలను రెచ్చగొట్టే నినాదాలకు దక్కుతోంది
ఓటు కోసం ఆశలు పంచి
రేపటి దేశాన్ని అప్పుల బాట పట్టిస్తున్నారు

ఉచితాల మత్తులో
శ్రమ విలువ మసకబారుతోంది
నిజాయితీ నిలబడలేని చోట
అవినీతి రాజాసనం ఎక్కుతోంది

ఈ నేలకో చరిత్ర ఉంది
రక్తంతో రాసిన వీరగాథలు ఉన్నాయి
శిలల్లో శ్వాసించిన శిల్పులు ఉన్నారు
ఆకాశాన్ని తాకిన దేవాలయాలు ఉన్నాయి
వేదాల వెలుగు ఉంది
శాస్త్రాల విద్వత్తు ఉంది
పురాణాల పరిమళం ఉంది

కాని
పాఠ్యపుస్తకాల పేజీల్లో
మన మూలాల ముద్ర కనిపించడం లేదు
మన మహాకవుల స్వరం
నెమ్మదిగా మసకబారుతోంది

మన రాజుల పరాక్రమం,
మన వీరుల త్యాగం,
మన నాగరికత గొప్పదనం
కొన్ని పంక్తుల్లోనే ముగిసిపోతున్నాయి

చిత్రం అంతా విచిత్రం
నిజం అంతా నిశ్శబ్దం
దిద్దుదామంటే
ఒకవైపు చట్టాలే గోడలై నిలుస్తున్నాయి
మరొకవైపు
కాపాడాల్సిన మనుషులే
కంచెలై అడ్డుపడుతున్నారు

ఎవరికివారే యమునా తీరే
ప్రస్తుత సమాజం
కుక్కలు చింపిన విస్తరిలా
చెల్లాచెదురైపోయినా


నా దేశం మీద ప్రేమ మాత్రం తగ్గదు
ఎందుకంటే
ఈ నేలలో ఇంకా
ధర్మం కోసం నిలబడే మనుషులు ఉన్నారు
మానవత్వం కోసం మ్రోగే హృదయాలు ఉన్నాయి
చీకటిని తిట్టేవారికంటే
దీపం వెలిగించే చేతులు ఇంకా ఉన్నాయి

అందుకే గర్వంగా చెబుతాను

లోపాలున్నా
లొంగని ఆత్మ ఉంది
గాయాలున్నా
గెలిచే శక్తి ఉంది
విభేదాలున్నా
విశ్వాన్ని ఆలింగనం చేసే సంస్కృతి ఉంది

అందుకే
నా దేశం గొప్పదయ్యా!

రామడుగు వేణుగోపాల్
దోహా, ఖతార్(మంథని)



95814 19999
చట్టం సాహితీ లోకం

## తిరుమల వాసా శ్రీ వేంటేశా

తిరుమల వాసా శ్రీ వేంకటేశా
ఆదుకొనరా మమ్ము ఓ శ్రీనివాసా
ఆపదమొక్కుల వాడవు నీవయ్యా
అందరికి ఇస్తావు నీ అభయ హస్తమును

తిరుమల వాసా

కరుణా సాగరా కమనీయ రూపా
కోరిన కోర్కెలను తీర్చెడి తండ్రివి
కష్టాలు కడతేర్చే దైవం నీవేనయ్యా
ఇష్టాలు తీర్చేటి ఇలవేలుపు నీవేనయ్యా

తిరుమల వాసా

ఏడేడు కొండలు నేనెక్కలేనయ్యా
ఎనలేని కానుకలను నేనివ్వలేనయ్యా
ఎందుకు స్వామి నాకు ఈ కష్టాలు
ఏనాడు చేసితినో ఎరుగక పాపాలు

తిరుమల వాసా

నిన్ను దర్శించగ వేచి యున్నాను
గంటల తరబడి కాచి యున్నాను
కలవారికేమో త్వరగా దర్శనాలు
నిరుపేదలకెందుకు ఈ ఎదురు చూపులు

తిరుమల వాసా

నిను దర్శించిన చాలునని అనుకుంటాను
మణులు మాణిక్యాలు నేనడుగలేదు
సిరి సంపదలను ఇవ్వమని నే కోరలేదు
నీ దర్శన భాగ్యము కల్గిన చాలనుకున్నాను

తిరుమల వాసా



అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం

95814 19999

# పుణ్యభూమి పూతలపట్టు



పురాణ నేపథ్యం
కుంతీ మధ్యమ పుత్రుడు, పవనసుతుడు భీమసేనుడు స్నానమాడిన పుణ్యజలధి భీమానది.
ఆ నదీతీరాన ద్రౌపదికి భీముడు ప్రేమతో పువ్వులు ఇవ్వగా,
పతివ్రత ద్రౌపది శిరసు వంచి "పువ్వు తలలో పెట్టు" అన్నది.
ఆ దివ్యమైన పలుకే కాలగమనంలో 'పూతలపట్టు'గా నామాంతరమైంది.
భీముని పాదస్పర్శతో నది భీమానదిగా,
శివపూజతో క్షేత్రం భీమేశ్వరాలయంగా వెలసింది.
పురాణగాథలు పలికే పుణ్యసీమ,
పూతలపట్టు మా జన్మభూమి, మా ప్రాణసీమ.

చారిత్రక వైభవం
చోళరాజుల కీర్తి లిఖించిన శిల్పకళా నిలయం ఇది.
రాతి శాసనాలపై నాటి వైభవం నేటికీ చెక్కుచెదరని సత్యం.
శతవర్షాల మహావృక్షం నీడన కొలువైన అంకాళమ్మ తల్లి,
వరదరాజుని కరుణ, శ్రీరామ నామస్మరణ, ఆంజనేయుని అభయం.
మసీదులో అజాన్, చర్చిలో గంటలు పలికే ఐక్యతా గానం మా సొంతం.

ఆధ్యాత్మిక దీప్తి
దక్షిణ భారతాన ప్రసిద్ధి చెందిన భీమేశ్వరాలయం ఇది.
మూడడుగుల ఎత్తున మరకతంతో శోభిల్లే శివలింగం ఇక్కడి ప్రత్యేకత.
వేదమంత్రాలతో నిత్యం మార్మోగే పవిత్ర సన్నిధానం.
శంకర గురుకుల స్వామీజీ పాదధూళితో పావనమైన నేల,
జీవసమాధితో పునీతమైన మహిమాన్విత క్షేత్రం.
వారి తపశ్శక్తి, యోగసిద్ధి నేటికీ కాచే మా పుణ్యగ్రామం.

సాహితీ సౌరభం, వెండితెర వెలుగు
"సీతామహాలక్ష్మి", "జానకి రాముడు", "జయం", "వర్షం" వంటి తెలుగు సూపర్ హిట్ చిత్రాలకు,
తమిళ చిత్రాలు 'జయం', 'మలై' చిత్రీకరణలకు వేదికైన నేల.
వెండితెరపై వెలుగొందిన మా ఊరి చలువ పందిళ్ళు, పచ్చని పొలాలు.
తెలుగు పండితులు, కవి కీర్తిశేషులు పూతలపట్టు శ్రీరాములు రెడ్డి
కంబరామాయణాన్ని తెలుగున రచించిన మహాకవి.
ఆ సాహితీ సౌరభం వెదజల్లిన మా మట్టి బలం, తెలుగు వెలుగు.

సేవామూర్తులు
ఆరు దశాబ్దాలుగా దేవాలయాలకు నిస్వార్థ సేవ చేసిన ధర్మమూర్తి
గ్రంథం శ్రీరామశెట్టి భక్తి, నిష్ఠ చిరస్మరణీయం.
దైవధనాన్ని, ఆలయ సంపదను కంటిపాపలా కాచిన త్యాగధనులు,
పూతలపట్టు ఆధ్యాత్మికతకు వారే సజీవ స్తంభాలు.

శివునికి త్రినేత్రాలై నిలిచిన ముగ్గురు ముద్దుబిడ్డలు:
భీమేశ్వర రెడ్డి, సుబ్బారెడ్డి త్యాగ దీపాలు ఆరనివి.
జగదీశ్వర్ రెడ్డి సేవానిరతి త్రినేత్రమై వెలుగగా,
అభివృద్ధి బాటలో ఊరిని నడిపే ఆత్మబంధువులై నిలిచారు.

ప్రజా నాయకులు
బంగ్లా ఆర్ముగం ఎమ్మెల్యేగా చట్టసభల్లో పూతలపట్టు గళం వినిపించె.
పాకాల పుష్పరాజ్ మార్కెటింగ్ సారథిగా రైతు బతుకును నడిపించె.
ఆనగల్లు మునిరత్నం జాతీయ మానవహక్కుల ఉద్యమ సింహమై,
అణగారిన వారి కోసం పోరాడి, చరితలో పూతలపట్టు పేరు సువర్ణాక్షరాలై లిఖించె.

తొలి గ్రామ సర్పంచ్ పూతలపట్టు దొరసామిరెడ్డి ధీరత్వం,
అరగొండ జగన్నాథరెడ్డి పాలనా దక్షత,
లక్ష్మీనరసింహ పిళ్ళై సేవలు,
తొలి ఎంపీపీ కృష్ణమూర్తి నిస్వార్థ సేవా గుణం ఆదర్శం.
కీర్తిశేషులు పూతలపట్టు సుబ్బారెడ్డి ఎంపీటీసీగా,
మండల ఉపాధ్యక్షునిగా మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ధీశాలి.

సర్పంచిగా శ్రీమతి మంజులమ్మ మహిళా శక్తికి ప్రతీకగా,
ఇంటింటికీ సంక్షేమం, వీధివీధికీ అభివృద్ధి కాంతులీనేలా చేసె.
ఉప సర్పంచ్లు గ్రంధి మల్లికార్జున శెట్టి, అరగొండ వెంకటరమణ రెడ్డి,
అబ్బాయిరెడ్డి లోకనాథ్ రెడ్డి పల్లె ప్రగతికి పాటుపడిన కార్యశూరులు.
మండల కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్ వలి, రషీద్,
ఎంపీటీసీలు ఆనగల్లు సుబ్రహ్మణ్యం, శ్రీమతి సత్య
కులమతాలకు అతీతంగా సేవలందించిన సహృదయులు, కర్మయోగులు.

మత సామరస్యం
గంగమ్మ జాతరైనా, పీర్ల చావిడి ఊరేగింపైనా, క్రిస్మస్ గీతమైనా,
అందరి నోట ఒకటే మాట: "మనమంతా ఒక్కటే".
భీమానది, భీమేశ్వర స్వామి సాక్షిగా సౌభ్రాతృత్వమే ఊపిరిగా,
ఐకమత్యమే బలంగా బ్రతికే గ్రామం మాది.

ఇది కేవలం ఊరు కాదు, ఒక చరిత్ర. ఒక సంస్కృతి. ఒక సజీవ కావ్యం.
పూతలపట్టు అంటే పుణ్యభూమి. కులమత బేధాలు లేని ఆదర్శ గ్రామం.
రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలిచే మా ఊరు.

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544

# సంక్షోభంలో పొదుపు దేశ ప్రగతికి గెలుపు

(పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం ( ఇరాన్ అమెరికా ఉద్రిక్తతల )
నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థను
కాపాడుకోవడానికి నరేంద్ర మోడీ
ఇచ్చిన ఏడు పొదుపు పిలుపులకు స్పందిస్తూ రాసిన కవిత)

## చట్టం సాహితీ లోకం

95814 19999

యుద్ధ సంక్షోభం
దేశ రక్షణకు పొదుపు
మంత్రం కావాలి

పచ్చిమాసియా తీరాల్లో
కమ్ముకున్న యుద్ధ మేఘాలు
చమురు ధరల సంక్షోభం
దేశ ప్రగతికి అడ్డంకిగా
నిలిచిన వేళ ప్రధాని నరేంద్ర
మోడీ ఇచ్చిన పొదుపు
మంత్రం అందరం పాటిద్దాం

స్వయం నియంత్రణతో దేశ
ఆర్థిక వ్యవస్థను కాపాడుదాం

వాహనాల వాడకం తగ్గిద్దాం
ప్రజా రవాణాను ఆశ్రయిద్ధాం
ఒకే కారులో నలుగురం
ప్రయాణిద్ధాం
ఇంధన భారాన్ని తగ్గిద్దాం
అనవసరపు ప్రయాణాలకు
స్వస్తి పలుకుదాం

వర్క్ ఫ్రమ్ హోంకు
ప్రాధాన్యత ఇద్దాం
బంగారు కొనుగోళ్ళుఆపి
విదేశీ మారకపు నిల్వలు
రక్షిద్దాం

పసిడిపై మోజును ఏదాది
పాటు వాయిదావేద్దాం

విదేశీ దిగుమతులు అడ్డుకుందాం
దిగుమతుల ప్రత్యామ్నాయ
ఉత్పత్తులు పెంచుదాం

పరాయి దేశాల వంట
నూనెల వాడకాన్ని తగ్గిద్దాం
స్వదేశీ నూనెలను ప్రోత్సహిద్దాం
ప్రకృతి సాగును ప్రోత్సహిద్దాం

విదేశీ విహార యాత్రలు వద్దు
స్వదేశీ పర్యటనే ముద్దు
స్వదేశీ మంత్రంతో ఆత్మనిర్భర
భారతను గెలిపిద్దాం

సొంత సుఖాల కన్నా
దేశ ప్రజల శ్రేయస్సేమిన్న
జాతి అభివృద్ధే ధ్యేయంగా
స్వదేశీయే జాతి జీవనశైలిగా
ఎంచుకుందాం స్వదేశీ
ఉత్పత్తులను నమ్ముదాం
స్వదేశీ ముద్దు విదేశీ వద్దు

ప్రధాని చెప్పిన ఏడు సూత్రాలు
పాటించడం మన జాతీయ
బాధ్యతగా స్వీకరిద్దాం
భారత దేశ ప్రతిష్ఠలు
ప్రపంచానికి చాటుదాం

పొదుపు అనే ఆయుధంతో
సంక్షోభాన్ని ఎదుర్కొందాం

ఆడంబరాలు వద్దు ఆదాయాన్ని
మించి వ్యయం చేయద్దు
అప్పుల పాలు కావద్దు
మిత వ్యయ మంత్రమే
మన ఆర్థిక వికాస తంత్రమై
ప్రగతికి దిక్సూచి కావాలి

మితవ్యయమే మనకు
రక్షణ కవచం అవుతుంది

ఆదాయాన్ని మించి ఖర్చు
చేయద్దు పొదుపుంచేసే
గుణమే ప్రగతికి పురోగతికి
మూలం

అవసరాల కోసం పరిమిత
ధనాన్ని వాడాలి
అనవసరపు కొనుగోళ్లకు
దూరంగా ఉండాలి

నేటి పొదుపే రేపటికి మదుపు
ఆర్థిక క్రమశిక్షణే వృద్ధికి
అభివృద్ధికి దిశ దశ కావాలి

కష్టపడి సంపాదించిన
ధనాన్ని దాచుకో
జాగ్రత్తగా వాడుకో
ఆర్థిక స్వతంత్రాన్ని
రక్షించుకో

అపరిమిత కోరికలకు పరిమిత
వనరులకు మధ్య సంతులితను
పాటించాలి సహజ వనరుల
అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో
వెలుగులు నింపాలి

ప్రభుత్వం పౌరసమాజం
పరిమిత ప్రత్యామ్నాయ
ప్రయోజనాలున్న వనరులను
అభిలషణీయంగా
ఉపయోగించాలి

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి
ఉత్పాదకత ఉపాధి
ఆదాయాలను సృష్టించాలి
మానవ వనరుల వికాసంతో
సంక్షోభాలను నివారించే శక్తి
సామర్థ్యాలు పెరుగాలి
సుస్థిర ఆర్థికాభివృద్ధితో
ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన
స్వయం స్వమృద్ధి జరగాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
కాలమిస్ట్ రచయిత
కరీంనగర్
9440245771




# పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్

## బుచ్చిబాబును లాంగ్ డ్రైవ్ తీసుకెళ్లిన రామ్‌చరణ్

రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు.




## చట్టం చిత్రం

# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ఒర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్థంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷-లకైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.




------------

# మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.







# పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు క్లిష్టం



కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్ లో గతేడాది ఫైనలిస్టు పంజాబ్ కింగ్స్ మళ్లీ ఉస్సూరుమనిపించింది. వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. గురువారం ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. అంతకుముందు సొంతగడ్డ ధర్మశాలలో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 200 పరుగులు చేసింది.
ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ స్టన్నింగ్ ఫిఫ్టీ (32 బంతుల్లో 587, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ ను ముంబై చివరి ఓవర్లో ఛేదించింది. 19.5 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. తెలుగు స్టార్ తిలక్ వర్మ సూపర్బ్ ఫిఫ్టీ ( 33 బంతుల్లో 75 నాటౌట్, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ముంబైకి ఓదార్పు విజయం దక్కింది. మరోవైపు వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను ప్రమాదంలో పడేసుకుంది పంజాబ్. శుక్రవారం జరిగే మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ కు ఓపెనర్లు వెటరన్ రోహిత్ శర్మ (25), ర్యాన్ రికెల్టన్ (23 బంతుల్లో 48, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) శుభారంభం అందించారు. ముఖ్యంగా ఆరంభంలో ఎక్కువగా స్ట్రైక్ తీసుకున్న రికెల్టన్ దడదడలాడించాడు. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగుతూ పంజాబ్ బౌలర్లను ఒత్తిడిలిఓకి నెట్టాడు. దీంతో తొలి వికెట్ కు 61 పరుగుల శుభారంభం దక్కింది. పవర్ ప్లేలో ముంబై 59 పరుగులు చేయగా, అందులో సింహభాగం రికెల్టన్ చేసినవే కావడం విశేషం. ఇక పవర్ ప్లే ముగిసిన తర్వాత ఓవర్లోనే రికెల్టన్ పెవిలియన్ కు చేరాడు. కాసేపటికే వరుస ఓవర్లలో నమన్ ధీర్ (9), రోహిత్ ఔట్ కావడంతో ముంబై కష్టాల్లో పడింది. పది ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయిన దశలో పీకల్లోతు కష్టాల్లో పడిన దశలో తిలక్ వర్మ, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్ (20) ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరంభంలో వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, పరుగులు సాధించారు. ఈ దశలో నెమ్మదిగా గేర్లు మార్చిన తిలక్.. భారీ సిక్సర్లతో అలరించాడు. యజ్వేంద్ చాహల్ బౌలింగ్ లో 106 మీటర్ల భారీ సిక్సర్ ను తిలక్ బాదడంతో ఏకంగా అది స్టేడియం బయట పడటం విశేషం. ఆ తర్వాత కీలక దశలో సిక్సర్లతో తను అలరించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్ కు 61 పరుగులు జోడించడంతో ముంబై రేసులోకి వచ్చింది. ఈ దశలో రూథర్ ఫర్డ్ ఔటైనా, విల్ జాక్స్ (10 బంతుల్లో 25 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) తో కలిసి తిలక్.. జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ విజయంతో ముంబై టోర్నీలో నాలుగో విజయం సాధించింది. మరోవైపు మ్యాచ్ కు ముందు తిలక్ పై రేసియల్ కామెంట్ చేసిన అర్షదీప్ సింగ్ కు తన బ్యాట్ తో సమాధానమిచ్చాడని ముంబై అభిమానులు అంటున్నారు. మరోవైపు వరుసగా ఐదో పరాజయంతో డీలా పడిన పంజాబ్.. మిగతా రెండు మ్యాచ్ లు గెలిస్తేనే నాకౌట్ దశకు చేరే ప్రమాదంలో పడింది. అజేయ అర్ధ సెంచరీతో రాణించిన తిలక్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.
.........

# గాయంతో జేమీ ఓవర్టన్ అవుట్..

## యువ ఆల్రౌండర్ డియాన్ ఫారెస్టర్ రాక




ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుత 2026 సీజన్‌లో గాయాల సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలోనే జట్టులో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ సీజన్‌లో టీమ్ తరపున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్ గా ఉన్న ఇంగ్లాండ్ స్టార్ జేమీ ఓవర్టన్ కుడి తొడ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఓవర్టన్ స్థానంలో సౌతాఫ్రికాకు చెందిన యువ ఆల్రౌండర్ డియాన్ ఫారెస్టర్‌ను సీఎస్కే మేనేజ్మెంట్ గురువారం ఒప్పందం చేసుకుంది. ఫారెస్టర్‌ను రూ. 75 లక్షల బేస్ ప్రైస్ కింద ఐపీఎల్ బృందంలోకి చేర్చుకున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. 32 ఏళ్ల జేమీ ఓవర్టన్ ఈ సీజన్‌లో చెన్నై విజయాలో చాలా కీలక పాత్ర పోషించాడు. ఆడిన 10 మ్యాచ్‌ల్లో ఏకంగా 14 వికెట్లు తీయడమే కాకుండా బ్యాటింగ్‌లో కూడా 136 పరుగులు చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో 45 యావరేజ్ తో వెయ్యికి పైగా పరుగులు చేసిన రికార్డు అతనికి ఉంది. టీ20ల్లో 140కి పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేయగలడు. మే 11న లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 3/36 వికెట్లతో చెలరేగి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు. అయితే గాయం తీవ్రత పెరగడంతో తదుపరి చికిత్స కోసం ఓవర్టన్ తన స్వదేశమైన ఇంగ్లాండ్‌కు బయలుదేరాడు. ఒక మంచి ఫామ్ లో ఉన్న ఆల్రౌండర్ ను కోల్పోవడం సీఎస్కే కు తీరని లోటు అని చెప్పవచ్చు. ఓవర్టన్ ప్లేస్‌లో వస్తున్న డియాన్ ఫారెస్టర్ ఈ ఏడాది మార్చిలోనే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికా తరపున ఇంటర్నేషనల్ డెబ్యూ చేశాడు. ఇప్పటివరకు ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 83 పరుగులు చేశాడు. రీసెంట్ గా పాకిస్తాన్ సూపర్ లీగ్ లో రావల్పిండిజ్ టీమ్ తరపున ఆడి తన ప్రతిభను చాటుకున్నాడు. ఫారెస్టర్ రాకతో చెన్నై టీమ్ మిడిల్ ఆర్డర్ లో బలం పెరుగుతుందని టీమ్ భావిస్తోంది. సౌతాఫ్రికా ప్లేయర్లు సాధారణంగా ఐపీఎల్ లో మంచి రికార్డు కలిగి ఉంటారు, అదే నమ్మకంతో మేనేజ్మెంట్ ఇతడిని ఎంపిక చేసింది. కొత్త కుర్రాడు సీఎస్కే ఎల్లో జెర్సీలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్ చెన్నై టీమ్ కు అస్సలు కలిసి రావడం లేదు. వరుసగా ఆటగాళ్లు గాయాల పాలవ్వడం కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ జట్టుకు దూరంగా ఉండగా, టాప్ ఆర్డర్ బ్యాటర్ ఆయుష్ మ్హాత్రే, ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ కూడా గాయాల వల్ల మధ్యలోనే వెనుదిరిగారు. అంతకుముందు రామకృష్ణ ఘోష్ గాయపడటంతో కర్ణాటక ఆల్రౌండర్ మెక్నీల్ నొరోన్హా కూడా జట్టులో చేరాడు. ఇలా ప్రతిసారి ఎవరో ఒకరు తప్పుకోవడంతో టీమ్ కాంబినేషన్ దెబ్బతింటోంది. మే 15న లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌లో చెన్నై ఎలాంటి వ్యూహంతో బరిలోకి దిగుతుందో వేచి చూడాలి. ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే ఈ మ్యాచ్ చెన్నైకి చాలా కీలకం.

# బుమ్రా సారథ్యంలో అరుదైన మైలురాయి!



ఐపీఎల్ 2026 సీజన్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఒక విలక్షణమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గురువారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాస్ వేయడానికి రావడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేడు. దీనితో బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఒకే సీజన్‌లో ముగ్గురు వేర్వేరు భారతీయ ఆటగాళ్లు (హార్దిక్, సూర్య, బుమ్రా) కెప్టెన్లుగా వ్యవహరించడం ఐపీఎల్ చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు కెప్టెన్లను మార్చిన ఐదో జట్టుగా ముంబై నిలిచింది. గతంలో 2008లో ముంబై తరపున హర్భజన్ సింగ్, షాన్ పొల్లాక్, సచిన్ టెండూల్కర్ కెప్టెన్లుగా ఉండగా, ఆ తర్వాత పుణే వారియర్స్ ఇండియా (2013), సన్ రైజర్స్ హైదరాబాద్ (2021), పంజాబ్ కింగ్స్ (2024) ఈ జాబితాలో చేరాయి. అయితే పైన పేర్కొన్న జట్లన్నీ భారతీయులు ఇంకా విదేశీ ఆటగాళ్ల కలయికతో కెప్టెన్లను మార్చగా, ముంబై ఇండియన్స్ మాత్రం ఈసారి ముగ్గురు భారతీయులకే ఆ బాధ్యతలు అప్పగించి సరికొత్త ట్రెండ్ సెట్ చేసింది. వరుస గాయాలు, సీనియర్ల గైర్హాజరీ వల్ల ఈ పరిస్థితి తలెత్తినప్పటికీ, ఇది ముంబై టీమ్ లో ఉన్న లీడర్‌షిప్ డెప్త్‌ను తెలియజేస్తోంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అరంగేట్రం కోసం చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఏకంగా 156 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆయనకు కెప్టెన్ అయ్యే అవకాశం దక్కింది. లీగ్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న రెండో ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. ఈ లిస్టులో రవీంద్ర జడేజా 200 మ్యాచ్‌లతో టాప్ లో ఉండగా, ఇప్పుడు బుమ్రా మనీష్ పాండే (153), అక్షర్ పటేల్ (148), కీరన్ పొలార్డ్ (137) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. టాస్ సమయంలో బుమ్రా ఒక చమత్కారమైన కామెంట్ కూడా చేశాడు. ముంబైకి కెప్టెన్ కాకముందే టీమిండియా టెస్ట్ టీమ్ కు కెప్టెన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నవ్వుతూ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హైలైట్ అవుతున్నాయి. ఈ 2026 సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకు అస్సలు కలిసి రావడం లేదు. వరుస ఓటములతో పాటు నాయకత్వ మార్పులు జట్టును ఇబ్బంది పెడుతున్నాయి. టీమ్ లోని కోర్ గ్రూప్ అలాగే ఉన్నా, కెప్టెన్సీలో స్థిరత్వం లేకపోవడం వల్ల మైదానంలో ప్లానింగ్ కష్టంగా మారుతోంది. అయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా బుమ్రా కెప్టెన్‌గా రావడంతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాన కోచ్ మాహేల జయవర్ధనే పర్యవేక్షణలో ఉన్న ఈ టీమ్, కనీసం మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. ప్లేఆఫ్స్ రేసులో నుంచి ఔట్ అయినప్పటికీ, బుమ్రా లాంటి అగ్రెసివ్ బౌలర్ నాయకత్వంలో ముంబై కొత్త ఉత్సాహంతో ఆడుతుందనే అంచనాలు ఉన్నాయి.

# తనను తానే ట్రోల్ చేసుకున్న రోహిత్ శర్మ



రాయ్‌పుర్ వేదికగా జరిగిన మ్యాచ్?లో పంజాబ్ కింగ్స్?పై గెలిచిన తర్వాత ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇది టీమ్?మేట్స్?కు నవ్వు తెప్పించింది. ఇందులో మరీ ముఖ్యంగా రోహిత్ తనను తాను స్వయంగా ట్రోల్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియోను ముంబయి ఇండియన్స్ ఎక్స్?లో షేర్ చేసింది. మ్యాచ్? అనంతరం జట్టు డ్రెస్సింగ్ రూమ్?లో ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిత్ మాట్లాడాడు. తనదైన శైలిలో రోహిత్ ఫన్నీ సెటైర్లు పేల్చడం అందరికీ నవ్వు తెప్పించింది. ఈ క్రమంలోనే తన బ్యాటింగ్?పై తానే ట్రోల్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో అందరూ తమవంతు కృషి చేశారని, ఈ విజయం సంపూర్ణ జట్టు కృషి అని అన్నాడు. అయితే తాను ఈ మ్యాచ్?లో తాను టెస్టు ఇన్నింగ్స్ ఆడుతూ ఎంజాయ్ చేస్తుంటే, మిగిలిన వాళ్లు తమవంతు సహకారం అందించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని అన్నాడు.'ఇది అద్భుతమైన విజయం! బ్యాటింగ్‌లో ఇది పూర్తిగా ఒక టీమ్?గేమ్. నేను మాత్రం నా టెస్టు క్రికెట్‌ను ఆస్వాదిస్తుండగా, జట్టులోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది' అని రోహిత్ అన్నాడు. అయితే రోహిత్ ఈ మ్యాచ్?లో 26 బంతులు ఆడి కేవలం 25 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ 96 మాత్రమే. దీంతో ఇలాంటి స్లో ఇన్నింగ్స్ ఆడినందుకు రోహిత్ తనపై తానే సెటైర్ పేల్చుకున్నాడన్నమాట! ఇది చూసిన నెటిజన్లు 'హిట్?మ్యాన్ తనను తానే ట్రోల్ చేసుకుంటున్నాడు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 201 పరుగులు లక్ష్యాన్ని ముంబయి 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తిలక్ వర్మ (75 పరుగులు, 33 బంతుల్లో), రికెల్టన్ (48 పరుగులు, 23 బంతుల్లో), విల్ జాక్స్ (25 పరుగులు, 10 బంతుల్లో) రఫ్ఫాడించగా, రోహిత్ శర్మ (25 పరుగులు, 26 బంతుల్లో), రూథర్?ఫోర్డ్ (20 పరుగులు, 21 బంతుల్లో) రాణించి జట్టు విజయంలో తలో చేయి వేశారు. బౌలింగ్?లో శార్దూల్ ఠాకూర్ 4, దీపక్ చాహర్, కార్బిన్ బోశ్, రాజ్ బవ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలి

## టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పరిస్థితి నిరాశజనకంగా ఉంది. ఆట కంటే కూడా జట్టు లోపల జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా కెప్టెన్ హార్దిక్ పాండ్య చుట్టూ ఏదో ఒక వివాదం తిరుగుతూనే ఉంది. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఆడకపోవడంపై రకరకాల చర్చలు మొదలయ్యాయి. అధికారికంగా వెన్నునొప్పి అని చెబుతున్నా, తెర వెనుక కథ వేరే ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబయి మేనేజ్‌మెంట్ హార్దిక్ విషయంలో ఒక కఠినమైన నిర్ణయం తీసుకోవాలి అని సెహ్వాగ్ సూచించారు. ముంబయి ఇండియన్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్ పాండ్యకు, మిగిలిన ఆటగాళ్లకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీనిపై సెహ్వాగ్ స్పందిస్తూ ఒకవేళ ఈ రూమర్స్ నిజమైతే ముంబయి ఇండియన్స్ వెంటనే హార్దిక్‌ను జట్టు నుంచి రిలీజ్ చేయాలి అని అభిప్రాయపడ్డారు. జట్టులో క్రమశిక్షణ, సమన్వయం లేనప్పుడు ఎంతటి స్టార్ ప్లేయర్ ఉన్నా ప్రయోజనం ఉండదు అని సెహ్వాగ్ పేర్కొన్నారు. అయితే ఈ వార్తలు నిజమో కాదో తనకు తెలియదని, ఒకవేళ నిజం అని తేలితే మాత్రం కఠినంగా ఉండాలి అని ముంబయికి సూచించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా ఆడలేదు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టు పగ్గాలు చేపట్టారు. బుమ్రా కెప్టెన్సీలో ముంబయి అద్భుత విజయాన్ని అందుకుని ఈ సీజన్‌లో నాలుగో గెలుపును నమోదు చేసింది. హార్దిక్ లేకపోయినా జట్టు గెలవడంతో, ఆయన అవసరం టీమ్‌కు ఉందా లేదా అన్న చర్చ మొదలైంది. అయితే సెహ్వాగ్ మాత్రం క్రికెట్ పరంగా చూస్తే హార్దిక్ చాలా విలువైన ప్లేయర్ అని, కేవలం ఆటను బట్టి చూస్తే ఆయనను కచ్చితంగా రిటైన్ చేసుకోవాలి అని అన్నారు. సెహ్వాగ్ తన వివరణలో హార్దిక్ పాండ్య మార్కెట్ వాల్యూ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో రిషబ్ పంత్ 27 కోట్లతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నారు. హార్దిక్‌కు ఇప్పుడు వస్తున్న 16 కోట్లు చాలా తక్కువ అని, నిజానికి అతను కూడా 27 కోట్ల విలువైన ఆటగాడే అని సెహ్వాగ్ ప్రశంసించారు. హార్దిక్ గతంలో ముంబయిలో సాధారణ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కూడా అద్భుతంగా రాణించారు అని, ఆయన ఆల్‌రౌండ్ ప్రతిభ జట్టుకు ఎప్పుడూ అవసరమే అని సెహ్వాగ్ గుర్తు చేశారు. డ్రెస్సింగ్ రూమ్‌లో తేడాలు ఉన్నాయనే వార్తలను సెహ్వాగ్ కొట్టిపారేయలేదు. ఒకవేళ చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి అని ముంబయికి సలహా ఇచ్చారు. "క్రికెట్ అనేది టీమ్ గేమ్ అక్కడ విభేదాలకు తావు ఉండకూడదు. హార్దిక్ పాండ్య వంటి క్వాలిటీ ప్లేయర్ ముంబయిలో ఉండటం జట్టుకు ఎంతో బలం. వ్యక్తిగత ఇగోలను పక్కన పెట్టి జట్టు కోసం ఆడాలి" అని సెహ్వాగ్ సూచించారు. సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి హార్దిక్ సేవలను వాడుకోవడమే తెలివైన పని అని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబ్‌తో మ్యాచ్‌కు హార్దిక్ దూరం అవ్వడంపై మేనేజ్‌మెంట్ చెబుతున్న కారణాలను చాలామంది నమ్మడం లేదు. కేవలం వెన్నునొప్పి వల్లనే అతను ఆడలేదా లేక కావాలనే పక్కన పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హార్దిక్ కనిపించకపోవడం బుమ్రా కెప్టెన్‌గా రాణించడం, జట్టు గెలవడం ఈ అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ముంబయికి ఇంకా రెండు మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచులలో హార్దిక్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన ఆడకపోతే ఇక ముంబయిలో హార్దిక్ కెరీర్ ముగిసినట్లే అనే కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. సెహ్వాగ్ లాంటి సీనియర్ క్రికెటర్ హార్దిక్‌ను రిలీజ్ చేయాలి అని అనడం ముంబయి ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న నేపథ్యంలో ముంబయి ఎవరిని రిటైన్ చేసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్స్ ఉన్న జట్టులో హార్దిక్ నాయకత్వంపై వ్యతిరేకత ఉందని వార్తలు వస్తున్నాయి. మరి మేనేజ్‌మెంట్ సెహ్వాగ్ అన్నట్లుగా హార్దిక్‌ను వదిలేస్తుందా లేక విభేదాలను సెట్ చేసి మళ్ళీ ఆయనకే పగ్గాలు ఇస్తుందా అన్నది వేచి చూడాలి.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999